రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com
ప్రకాశం
జిల్లా వార్తలు










# ప్రతి కుటుంబం నుంచి..


# ఓ పారిశ్రామికవేత్త రావాలి

- ఇంటింటా ఇండస్ట్రీ.. రాష్ట్రానికి ప్రగతి
- యువతను వ్యాపారాలుగా మార్చుదాం
- పరిశ్రమలు లేకే వలసలు
- పారిశ్రామికీకరణకు శ్రీకారం
- ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, యువతకు ప్రోత్సాహం
- పారిశ్రామిక ప్రగతితో పల్లెలు అభివృద్ధి
- ఇకపై వలసలు వెళ్లకూడదు
- మనమే ఉపాధి కల్పించాలి
- కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- అయ్యవారిపల్లెలో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన
- వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు

వలేటివారిపాలెం, మే 25 (జాతీయ వార్త): గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధికి మరింత ఊతమిస్తూ కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ప్రెన్యూర్ లక్ష్యంతో నిర్వహించిన ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ 2026లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 38 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా సీఎంచంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లికి కూడా చోటు దక్కింది. 100 ఎకరాల విస్తీర్ణంలో మౌలిక వసతులు కల్పన కోసం 9 కోట్ల రూపాయల నిధులతో ఏర్పాటు కానున్న ఈ పారిశ్రామిక వాడను సోమవారం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సబ్ కలెక్టర్ దామెర హిమవంశితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఎంఎస్ఎంఈ పార్క్ ద్వారా స్థానిక యువతకు స్వయం ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయన్నారు. గ్రామీణప్రాంతాల్లో చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అవసరమైన మౌలికవసతులు ఒకేచోట అందుబాటులోకి వస్తాయని. దీనివల్ల యువత వ్యాపార రంగంలోకి అడుగుపెట్టేందుకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఇంటింటా పారిశ్రామిక విప్లవం రావాలన్నారు. ప్రతి కుటుంబం ఉపాధి కేంద్రంగా ఎదగాలి.. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలి. ఉద్యోగాల కోసం వెతకడం కాదు... ఉద్యోగం ఇచ్చేస్థాయికి యువత ఎదగాలని కోరారు. కలలను వ్యాపారాలుగా మార్చుకుందాం. పారిశ్రామికవేత్తలుగా ఎదుగుదాం అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పరిశ్రమలతో వలస నివారణ తగ్గుతుందన్నారు. కందుకూరు నియోజకవర్గం దశాబ్దాలుగా పెట్టుబడులు, పరిశ్రమలు లేక వలసలప్రాంతంగా మారిపోయిందన్నారు. ఈ దుస్థితిని మార్చేందుకే కూటమి ప్రభుత్వం వికేంద్రీకృత పారిశ్రామికీకరణకు శ్రీకారం చుట్టిందని, స్థానిక ఉత్పత్తులను ఆధునీకరించి ఇక్కడి ప్రజలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్రావు, ఏపీఐఐసీ డి కృష్ణవేణి, మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం (చిన్న), గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున, యూనిట్ ఇన్చార్జ్ న్యాయవాది ప్రగడ శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ కాకుమాను హర్ష కుమార్, ఆవుల నరేష్, రాజా, ప్రగడ మోహన్ కుమార్, మాజీ ఎంపీటీసీ వలేటి నరసింహం, పలువురు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.




ప్రకాశం

* దూబగుంటలో అంబేద్కర్ విగ్రహ రజతోత్సవ వేడుకలు
* గ్రామ యువజన సంఘం ఆధ్వర్యంలో కందుకూరులో భారీ ర్యాలీ
* తరలివచ్చిన దళిత బహుజనులు
* దళితులు ఐకమత్యంతో హక్కులు సాధించుకోవాలి
* ప్రజా వాగ్గేయకారుడు గోరటి వెంకన్న




## అంబరాన.. అంబేద్కర్..

# పాతికేళ్ల సంబరం





కందుకూరు, మే 25 (జాతీయ వార్త): కందుకూరు పురపాలక సంఘం పరిధిలో దూబగుంట గ్రామంలో గ్రామ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహ రజతోత్సవ వేడుకలు అంబరాన్ని తాకాయి. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి 25 సంవత్సరాల అయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. తొలుత కందుకూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి దూబగుంట వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున దళిత బహుజనులు పాల్గొన్నారు. అనంతరం దూబగుంటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో తెలంగాణ ఎమ్మెల్సీ, ప్రజా వాగ్గేయకారుడు డాక్టర్ గోరటి వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దళితులు ఐకమత్యంతో హక్కులను సాధించుకోవాలన్నారు. రాజ్యాంగ పరమైన హక్కుల సాధన కోసం దళితులు ఐక్య పోరాటానికి సిద్ధం కావాలన్నారు. మాల, మాదిగల మధ్య వున్న సమస్యలను ఇరువర్గాలు సామరస్యంతో పరిష్కరించుకోవాలి తప్ప మనువాద పాలకులు ఆడే నాటకంలో బలిపశువులు కాకూడదన్నారు. గౌతమ బుద్ధుని మార్గంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సిద్దాంత వెలుగులో రాజ్యాధికారం సాధించినప్పుడే బహుజనుల సమస్యలకు విముక్తి సాధ్యపడుతుందని గోరటి వెంకన్న చెప్పారు. దూబగుంట అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, బహుజన కెరటాలు వ్యవస్థాపకుడు పల్నాటి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ సభ లో ప్రముఖ సాహిత్య విమర్శకులు ప్రొఫెసర్ కోయి కోటేశ్వరరావు, వి.సి.కె. ఏపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.జె.విద్యాసాగర్, కావలి ఎంఇవో బండి గోవిందయ్య, ఎస్.డబ్ల్యు. ఎస్.ఎం హాస్టల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గౌడపేరు కోటిలింగం, కళ్ళగుంట మోహనరావు, బి.టి.ఏ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా, చలంచర్ల బ్రహ్మయ్య,రిటైర్డ్ లెక్చరర్ కొప్పోలు కామేశ్వరి, బండి ధనమ్మ, దాసరి బాలకృష్ణ, కట్టా సుచరిత తదితరులు పాల్గొన్నారు. బహుజన కళామండలి ఉదయభాస్కర్ బృందం ఆలపించిన సామాజిక చైతన్య గీతాలు, గోరటి వెంకన్న ఆట,పాట సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సభలో పలు గ్రామాలకు చెందిన అంబేద్కర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## ప్రకాశం



### శాంతి వాతావరణంలో బక్రీద్ పండుగను చేసుకోండి

* డీఎస్పీ బాలసుబ్రమణ్యం

**కందుకూరు, మే25 (జాతీయ వార్త):** రాబోవు బక్రీదు పండగ సందర్భంగా కందుకూరు పట్టణ పరిధిలోని ముస్లిం మత పెద్దలతో కందుకూరు డిఎస్పీ సిహెచ్ వి బాలసుబ్రమణ్యం సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పి మాట్లాడుతూ బక్రీద్ పండగ సందర్భంగా అందరూ మతసామరస్యాన్ని పాటించాలని, ఇతర మతాల మనోభావాలను గౌరవిస్తూ శాంతి వాతావరణంలో పండగ జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐ షేక్ అన్వర్ బాషా, పట్టణ ఎస్ఐ పులి శివ నాగరాజు పాల్గొన్నారు.

### మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

**కందుకూరు, మే25 (జాతీయ వార్త):** మద్యం సేవించి వాహనం వాహనం నడిపిన పాలూరు గ్రామానికి చెందిన గుంతోటి శివ శంకర్ కందుకూరు టౌన్ ఎస్ఐ పులి శివ నాగరాజు బ్రీత్ అనలైజర్ ద్వారా తనిఖీ చేసి అతనిని కందుకూరు అడిషనల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ డి.రమేష్ బాబు ఎదుట హాజరపరచగా విచారించిన న్యాయమూర్తి సదరు వ్యక్తికి 7 రోజులు జైలు శిక్ష విధించారని సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా కందుకూరు టౌన్ ఎస్ఐ పులి శివ నాగరాజు మాట్లాడుతూ ఎవరైనా మద్యం మత్తులో వాహనాలు నడిపితే వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని, మద్యం మత్తులో వాహనాలు నడిపేవారికి కోర్టు పదివేల రూపాయలు జరిమానా లేదా జైలు శిక్ష విధిస్తుందన్నారు.

### టీడీపీ నియోజకర్గ పరిశీలకురాలిగా శ్రావణి రెడ్డి



**కందుకూరు, మే25 (జాతీయ వార్త):** కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకురాలిగా మట్టం శ్రావణిరెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది. ఈమె ప్రస్తుతం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును శ్రావణి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

# పొగాకు రైతులకు గిట్టుబాటు ధర వచ్చే వరకూ.. పోరాడుతాం

* పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి * మొత్తం పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి * వైసీపీ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్

**కందుకూరు, మే 25 (జాతీయ వార్త):** పొగాకు రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక పామూరు రోడ్ లోని 27వ నెంబర్ వేలం కేంద్రము వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో రైతులు పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పంట పండించిన రైతుకు సరైన ధర రాక పంట అమ్ముకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ పంటకు గిట్టుబాటు ధర లేక రైతులంతా ఉరి వేసుకునే పరిస్థితి దాపురించిందని అన్నారు. కందుకూరు ప్రాంతంలోని వేలం కేంద్రాల్లో కొనుగోలుదారులు సిండికేట్ అయ్యి రైతులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. దీనిని గురించి బోర్డు అధికారులను అడిగితే వారు సరైన సమాధానం చెప్పకుండా చేతులు దులిపేసుకుంటున్నారు. పెరిగిన ధరలు పెట్టుబడి ఖర్చులు కూలీలు బ్యార్నీ రెంటలు, ట్రాన్స్పోర్ట్ ఖర్చుల వలన రైతులకు తడిసి మోపిడవుతుంది. పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు అప్పులు తెచ్చి వడ్డీలు కట్టలేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతుకు న్యాయం జరిగే వరకూ అవసరమైతే రైతుల పక్షాన ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని అని అన్నారు. గత ప్రభుత్వం జగనన్న హయాంలో మార్క్ ఫెడ్ ద్వారా ప్రతి పంటను కొనుగోలు చేసి రైతుకు గిట్టుబాటు ధర కల్పించారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేలం పాటలో జోక్యం చేసుకొని రైతుకు మద్దతు ధర ప్రకటించాలి. మార్క్ పెడ్ (రైతు సహకార సంఘాలు) ద్వారా గిట్టుబాటు ధరలకు పొగాకు పంట కొనాలన్నారు. వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఈక్రాప్ నమోదు ద్వారా పంట నష్టం జరిగినప్పుడు వెంటనే నష్టపరిహారం రైతుల ఖాతాల్లోనే జమ అయ్యేవిధంగా చెల్లించడం



జరిగింది. ఈ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఈ క్రాపింగ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పండిత్ కామరాజు, పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య,రాష్ట్ర బూత్ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు వలేటివారిపాలెం మండల అధ్యక్షులు అనుమూల లక్ష్మి నరసింహ, లింగసముద్రం మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర్ రెడ్డి లింగసముద్రం ఎంపీపీ పెన్నా. కృష్ణయ్య, జిల్లా సెక్రెటరీ చీమల వెంకటరాజా, జిల్లా వర్కింగ్ సెక్రెటరీ పాశం కొండయ్య,రాష్ట్ర కల్చరల్ విభాగం అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు,జిల్లా మున్సిపల్ వింగ్ సెక్రెటరీ నగల్ల నారయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బిల్లా రమణయ్య, ఐటీవింగు పాలవెల్లి అమర్నాథరెడ్డి, సోషల్ మీడియా వింగ్ అధ్యక్షులు కాపులూరి మధుసూదన్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు చనమాల కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు ఉప్పుటూరి నాగేశ్వరరావు, రైతు సంఘం అధ్యక్షులు చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు,జిల్లా అధికార ప్రతినిధి బద్దిపూడి



జయరావు, రైతువింగు నాయకులు చింతం వెంకారెడ్డి, కట్టా.హనుమంతరావు, గుడ్లూరు ఉపాధ్యక్షులు కాట్రగడ్డ వెంకట్రావు, లింగసముద్రం నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వర్లు కొత్త మహేష్ షేక్ దస్తగిరి,గొర్ల రమేష్,ఈర్ల. వెంకటేశ్వర్లు గ్రీవెన్స్ అధ్యక్షులు ఎరమాల.నాగభూషణం, పట్టణ ఉపాధ్యక్షులు తలపనేని. గోపి, పత్తిపాటి శ్రీనివాసులు, గోకరాజు సుబ్బారావు, అన్నా బత్తిని మాల్యాద్రి, కొండూరు.నర్సారెడ్డి నియోజకవర్గ మహిళానేతలు తన్నీరు.ధరణి,లక్ష్మి, ఆదాంభీ తదితరులు పాల్గొన్నారు. 27 వ నెంబర్ ఆక్షన్ నిర్వహణ అధికారికి వినత పత్రం అందజేశారు.

### పొగాకు రైతులను ఆదుకోవాలని కిసాన్ మోర్చా నిరసన

ఎస్టిసికి నిధులు కేటాయించి, మార్కెట్ లో పోటీతత్వాన్ని పెంచి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, పొగాకు రైతులను ఆదుకోవాలని కందుకూరులోని పామూరు రోడ్ లో గల 27 వ పొగాకు వేలం కేంద్రం వద్ద సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం పొగాకు రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు మాదాల రమణయ్య, కే.వీరారెడ్డి మాట్లాడారు. పొగాకు రైతుల ఆందోళనకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముప్పా రమేష్, ఏఐటీయుసీ జిల్లా నాయకులు బూసి సురేష్, రైతు నాయకులు నేతి మహేశ్వర రావు మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విదేశీ మారకద్రవ్యాలు, ఎక్సైజ్ సుంకాల రూపంలో కేంద్ర ప్రభుత్వానికి విపరీతంగా ఆదాయాలు వస్తున్నాయని పేర్కొన్నారు. పొగాకు కంపెనీలు వేల కోట్ల రూపాయలు




లాభాలను అర్జిస్తున్నారని చెప్పారు. అయితే పొగాకు రైతులు మాత్రం నష్టాల్లో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం మండల రైతులు తోకల సుబ్బారావు, వరికూటి సంజీవరెడ్డి, తాటికొండ రమణయ్య, ఉట్లపల్లి వెంకటేశ్వర్లు, అనుమోలు రత్తయ్య, మాదాల మాధవ, మామిళ్ళపల్లి మహేష్, నాయుడు, వలేటి సుధాకర్, బోరెడ్డి రమణయ్య, మహేంద్ర, చెన్నకేశవులు, దువ్వూరి జాన్, ఆనంద్, నరసయ్య, బొల్లోజులు బాల బ్రహ్మచారి, సుభాను తదితరులు పాల్గొన్నారు.

# గట్టెక్కనున్న రైతుల కష్టాలు

* రూ.40లక్షలతో కాలువపై బ్రిడ్జి నిర్మాణం
* భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

**ఉలవపాడు, మే 25 (జాతీయ వార్త):** మండలంలోని కృష్ణాపురం రైతుల కష్టాలు తీరబోతున్నాయి. ఎలికేరు చెక్ డ్యాం నుంచి చాగొల్లు చెరువుకు వెళ్లే కాలువపై కృష్ణాపురం పొలాల వద్ద బ్రిడ్జి పదేళ్ల క్రితం కూలిపోగా... దాని స్థానంలో 40 లక్షల నిధులతో కొత్తగా బ్రిడ్జి నిర్మించనున్నారు. ఆ పనులకు స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ.... కృష్ణాపురం రైతుల భూములన్నీ ఇటువైపే ఉన్నాయని, బ్రిడ్జి కూలిపోవడంతో పంట ఉత్పత్తులు తెచ్చుకోవడానికి అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. సమస్య గురించి ఎన్నికలకు ముందు తన దృష్టికి రైతులు అనేకసార్లు తీసుకొచ్చారని చెప్పారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో, 40 లక్షల రూపాయలతో కొత్తగా బ్రిడ్జి నిర్మించబోతున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు చక్రవర్తుల విజయ్ కుమార్, నీటిపారుదల శాఖ జేఈ సీతారామయ్య, టీడీపీ నాయకులు మందాడి హనుమంతరావు, కొల్లి శేషయ్య, కోడిపల్లి పోతురాజు, మందాడి ప్రసాద్, నక్కా మస్తాన్, చౌదుబోయిన హరిబాబు, గణపతిరాజు చలపతి, జాజుల రవి, మల్లవరపు కోటిరెడ్డి, లక్కంరాజు వెంకట్రామరాజు, పోలుబోయిన శ్రీను, రాచగర్ల శివ, కూనం బ్రహ్మారెడ్డి, బండి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.









Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546